విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 6, ఆగస్టు 2024 8 పేజీలు


## రికార్డులు తగలబెట్టిన వారిని తీక్షణమే అరెస్టు చేయాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు**

**విశాలాంధ్ర-రాయచోటి :** అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్-కలెక్టర్ కార్యాలయంలో భూ రికార్డులు తగలబెట్టిన వారిని తీక్షణమే అరెస్టు చేయాలని, జిల్లా వ్యాపితంగా భూ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఆగస్టు 12న జిల్లా వ్యాపితంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు కోరారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. నరసిం హులు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో జిల్లా వ్యాపితంగా అనేక భూకుంభ కోణాలు పేదల భూములు ఆక్రమణకు గురైయ్యాయని పేదలపై దాడు లు చేశారని ఆరోపించారు. మదనపల్లి నియోజకవర్గంతో -2లో

### కృష్ణ గోదావరి నీటి హక్కుల పరిరక్షణకు...

# ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**- బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కాదది బిజెపి ట్రిబ్యునల్**

**- కలెక్టరేట్ వద్ద ఆందోళనలో ఏఐకేఎస్ జాతీయ సమితి సభ్యులు గాలి చంద్ర**

**విశాలాంధ్ర-కడప రూరల్ :** కృష్ణ గోదావరి నీటి హక్కుల పరిరక్షణకై రాష్ట్ర ప్రభుత్వం పట్టాలి చర్యలు చేపట్టాలి అని సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ఏపీ రైతు సంఘం ఆందోళనలో ఏఐకేఎస్ జాతీయ సహిత సభ్యులు గాలి చంద్ర డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్రిజేష్కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల పునఃపంపిణీ ద్వారా మన రాష్ట్ర నీటి హక్కులను కాపాడాల్సిన సమయం ఆసన్నమైంది. ఆగస్టు 2వ వారంలోపు రాష్ట్ర ప్రభుత్వం తమ వాదనలతోకూడిన నివేదికను ఇవ్వాలని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కోరింది. ఇప్పటికే రెండు, మూడు పర్యాయాలు గత ప్రభుత్వ హయాంలో ట్రిబ్యునల్ ఈ మేరకు ఆదేశించినా పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వంలోని జలశక్తి విభాగం వారు 06.10.2023వ తేదీన భారత ప్రభుత్వం ద్వారా గజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. మన రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా, గోదావరి నదులనుండి తమకు కేటాయించిన, కేటాయించవలసిన నీటిని సమగ్రంగా విశ్లేషించి బ్రిజేష్కుమార్ ట్రిబ్యునల్ ముందు మన వాదనలు వినిపించాలి. కృష్ణా, గోదావరి నదులపై ఆంధ్రప్రదేశ్ చివరి రాష్ట్రమైనందున కృష్ణానదినుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లభించిన నీటి కేటాయింపుల ప్రకారం కృష్ణానదిలో 75 శాతం విశ్వసనీయతతో, సాలీనా 2060టి. యం.సిల నీరు నదీప్రవాహం ద్వారానూ, మరియు 70 టి.యం.సిల నీరు రీ జనరేటెడ్ విధానం ద్వారా లభిస్తుందని నిర్ధారించారు. నదరు నీటిలో, మహారాష్ట్రకు 585 టి.యం.సిలు. కర్నాటకకు 734 టి.యం.సిలు చివరిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశకు 811 టి.యం.సిల నీటిని వినియోగించుకునే విధంగా పంపిణీచేయటం జరిగింది. జస్టిస్ బచావత్ ట్రిబ్యునల్ వారు. వివిధ రాష్ట్రాల మధ్య కృష్ణనది జలాలను పంపిణీ చేసే విషయంలో ఈ క్రింది అంశాలను ప్రధమంగా పరిగణనలోనికి తీసుకోవాలి. అంతర్జాతీయంగా అమలులో ఉన్న ప్రధమ వినియోగదారునికి ప్రధమ హక్కు అనే సూత్రాన్ని, మరియు మనదేశంలో -2లో

## సీపీఐ సీనియర్ నేత దావీదుకు ఘన నివాళులు

**విశాలాంధ్ర-కడప రూరల్ :** సిపిఐ సీనియర్ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు, జిల్లా నీటి సంఘం మాజీ అధ్యక్షులు కామ్రేడ్ ఎం. వెంకటసుబ్బయ్య (దావీదు) (90) శనివారం మధ్యాహ్నం మృతి చెందడంతో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్లు ఆదివారం నాడు ఆయన నివాసం వద్ద ఆయన భౌతిక గాయానికి పార్టీ పతాకాన్ని కప్పి పుష్పగుత్యాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాతకాలం కమ్యూనిస్టులైన ఎద్దుల ఈశ్వర్ రెడ్డి జే వెంకట్రామిరెడ్డి ఎం శివరామిరెడ్డి లతోపాటు సీనియర్ కమ్యూనిస్టు నేతల ప్రోత్సాహంతో సుదీర్ఘకాలం పాటు కమ్యూనిస్టు భావజాలాల తో నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాల కోసం కుటుంబాన్ని సైతం త్యాగం చేసి వ్యవసాయ కూలీల కోసం రైతుల కోసం అనేక పోరాటాలు సాగించాలని ఈ నేపథ్యంలోనే మారుమూల గ్రామమైన పెండ్లిమర్రి మండలం తిప్పిరెడ్డిపల్లి గ్రామంలో జన్మించిన వెంకటసుబ్బయ్య పనిచేశారన్నారు తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా కొనసాగారన్నారు. వెంకటసుబ్బయ్య అణగారిన వర్గాల కోసం జిల్లాలో నియోజకవర్గంలో అనేక పోరాటాలు చేసి పేదల పక్షాన నిలబడి పేదల పెన్నిధిగా నిలిచారన్నారు. వెంకటసుబ్బయ్య మృతి కమ్యూనిస్టు పార్టీకి నియోజక వర్గంలో మండలంలో వ్యవసాయ కార్మిక వర్గానికి రైతు సంఘానికి తీరనిలోటని ఆయన అన్నారు. వెంకటసుబ్బయ్య ఆశయాలను నెరవేర్చడంలో సిపిఐ అంకితభావంతో -5లో

# ఇళ్ల స్థలాలపై ప్రభుత్వ ప్రకటన

**- పేదోళ్లలో ఆనందం....**

**- జగనన్న కాలనీల సంగతేమిటో?**

**విశాలాంధ్ర-రాయచోటి :** రాష్ట్రంలో కొత్తగా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో వచ్చిన కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి సంబంధించి చేసిన ప్రకటన పేద ప్రజలు ఆనందం వ్యక్తం అవుతుంది. పేద ప్రజలకు గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల వారికి రెండు సెంట్లు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. అంతేకాకుండా ఇళ్ల నిర్మాణానికి మొత్తం 4వ లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటాగా 2.5 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 1.5 లక్షలు అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో సొంత ఇంటి కోసం పేద మధ్యతరగతి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మూడు సెంట్లు స్థలంలో మంచి ఇంటిని నిర్మించుకోవచ్చు అని పట్టణాలలో రెండు సెంట స్థలంలో కూడా మంచి ఇంటి నిర్మాణం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ప్రజల అభిప్రాయపడుతున్నారు. నాలుగు లక్షల రూపాయలు ప్రభుత్వం సహాయంగా అందిస్తే మంచి ఇల్లు నిర్మాణం జరుగుతుందంటున్నారు. ఇంతవరకు బాగానే ఉంది, అయితే ఇది ఎప్పటినుంచి అమలు జరుగుతుందో అన్నదానిపై ప్రజలు ఎదురుచూస్తున్నారు. 2014-19 మధ్యలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు టిట్కో ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది వాటికి అవసరమైన అంగులు పలుచోట్ల సమకూర్చింది. ఇందులో లబ్దిదారులను మూడు తరగతులుగా విభజించి వారి వాటా కింద 1 లక్ష, 50వేలు, 25 వేల రూపాయలు చెల్లిస్తే ఆ మేరకు ఇంటి నిర్మాణానికి బ్యాంకు రుణంతో ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది. నిర్మాణాలు దాదాపు పూర్తి అయిన తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రాకపోవడంతో టిట్కో ఇల్లు పేదలకు అందలేదు. ఈ టిట్కో ఇండ్లు విషయంలో కొన్నిచోట్ల లబ్ధిదారులు పేర్లను మార్చి వేయడం తోలుత బ్యాంకులకు చేరిన జాబితాలలో ఉన్న లబ్దిదారులకు డబ్బులు కట్టాలని బ్యాంకులు వెల్లడం జరిగింది. దీంతో లబ్దిదారులకు ఇబ్బందులు కలిగాయి. అయినప్పటికీ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాలేదు. లబ్దిదారులకు అందలేదు ఇప్పుడు మళ్లీ తెలుగుదేశం నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రావడంతో టిట్కో ఇళ్ళు మళ్లీ తమకు అందుతాయని ఆశతో గతంలో లబ్దిదారులుగా ఉన్నవారు ఎదురుచూస్తున్నారు. మరో పక్క జగనన్న కాలనీ సంగతి ఏమిటి అన్నది ఇప్పుడు ప్రశ్నార్థంగా మారింది. జగనన్న కాలనీలకు -5లో

## ప్రజల న్యాయపరమైన సమస్యలు తక్షణం పరిష్కరించాలి

విశాలాంధ్ర–రాయచోటి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను బాధ్యతాయుతంగా పరిష్కరించాలని డిఆర్ ఓ సత్యనారాయణరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ఓతో పాటు కలెక్టరే ట్ ఎస్డిసి రామసుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి అందిన సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి, ప్రజలు ఇచ్చిన అర్జీలోని అంశంపై దృష్టి పెట్టాలి, క్షేత్రస్థాయిలో పర్యటించి పారదర్శ కతతో నాణ్యతగా సమస్యలను పరిష్కరించాలి. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలి. పెండింగ్ దరఖాస్తులు రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వస్త్రాలను విక్రయించాలి

విశాలాంధ్ర–పులివెందుల: వ్యాపార అభివృద్ధికి నాణ్యమైన వస్త్రాలను విక్రయించాలని వైసీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణం పాత మార్కెట్ పరిధిలో వైఎస్ జయమ్మ కాంప్లెక్స్‌లో వైసీపీ నాయకులు కొంగనపల్లి రవికుమార్, సాయిజోషికలు ఏర్పాటు చేసిన వస్త్ర దుకాణాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధి కోసం నాణ్యతా ప్రమాణాలతో కూడిన వస్త్రాలను విక్రయిం చినప్పుడే మంచి పేరు వస్తుందని, తద్వారా వినియోగదారుల నుంచి మన్నలను పొందే అవకాశం ఉందన్నారు. గుడ్‌విల్ సాధిస్తే వినియోగదారులు కూడా దుకాణానికి వచ్చి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖర్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబరు దాసరి చంద్రమౌళి, వైసీపీ నాయకుడు హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర–యర్రగుంట్ల : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నాయకులు కె.శివశంకర్ రెడ్డి, బూచుపల్లి గంగాధర్‌రెడ్డి, తుంగా మోహన్ పేర్కొన్నారు. సోమ వారం ఇక్కడి విలేకరులతో వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని గుర్తు చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ఆ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు ప్రారంభిం చిందన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గ వ్యాప్తంగా కూడా ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి హయాంలోనే చెప్పుకోదగ్గ అభివృద్ధి సాధ్యమైందని వారు వివరించారు. ప్రస్తుతం ఎర్రగుంట్ల మండలం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయని త్వరలోనే మంచి ఫలితాలు చూడవచ్చునని వారు వివరించారు.

## ... తక్షణమే అరెస్ట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి) పాటు తంబళ్ళపల్లి, పీలేరు నియోజకవర్గంలో భూ కుంభకోణాలు బయటపడతా యనే కారణంతోనే మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాల యంలో భూ రికార్డులు తగలబెట్టారని, అలాంటి వారికి సహకరించిన అవినీతి రెవెన్యూ అధికారులపై పోలీసులు కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని, జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల్లో భూ రికార్డులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు తోపు కృష్ణప్ప, సాంబశివ, సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, విశ్వ నాథ నాయక్, సుధీర్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పందుగోల మణి,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ష్...గప్‌చుప్..!

- విస్తరిస్తున్న జూదం
- క్రికెట్ బెట్టింగ్‌లకు కరువు లేదు
- ట్రాఫిక్ సమస్య యధాతదం
- నూతన సీఐ ముంగిట సవాళ్లు

విశాలాంధ్ర–యర్రగుంట్ల : గ్రామాల్లో ఎక్కడ ఏం జరుగుతోందో దృష్టి సారించండి. ఆర్థిక మోసాలు..రుణ యాప్‌ల ఆగడాలు, అసాంఘిక కార్యకలాపాలు.. ఇలా ఏం జరిగినా సరే పోలీసులకు తెలియాలి. భూ వివాదాలు, ఆర్థిక వివాదాలు అవి ఏ పరిస్థితులకు దారి తీస్తాయో అంచనా వేయాలి. గ్రామాల్లో పటిష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి. గ్రామ, వార్డు మహిళా పోలీసులకు తమపరిధిపై పూర్తి సమాచారం ఉండాలి. ఇది ప్రతి పోలీసు ఉన్నతాధికారుల సమీక్షా సమావేశాల్లో దొర్లే మాటలే. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో మోసాలు, వివాదాలతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జోరుగా నడుస్తున్నాయి. పారిశ్రామికవాడల ఖ్యాతి గడించిన ఎర్రగుంట్ల ప్రాంతంలో చాపకింద నీరులా అసాంఘిక కార్యకలాపాలు పెట్రేగిపోతున్నాయన్న బలమైనారోపణలు ఉన్నాయి. మట్కా పేకాట, క్రికెట్ బెట్టింగ్ కొనసాగుతూనే ఉంది. పోట్లదుర్తి, చిలమకూరు,వలసపల్లె, ఎర్రగుంట్ల ప్రాంతాల్లో పేకాట జూదం సాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ఆర్టీపీపీ నుండి పలు ప్రాంతాలకు రవాణా అవుతున్న ఫ్లయాష్ వాహనాలు అధిక టన్నేజీతో వెళుతూ ఫ్లయాష్ బూడిదను రోడ్లపై వెదజల్లుతున్నాయి. నిత్యం భారీ వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. అయితే ఇక్కడ విధుల్లో పోలీసులు కనిపించకపోవడం, ఒకవేళ ఉన్నప్పటికీ రోడ్ల పక్కన నిల్చొని పిచ్చాపాటిగా మాట్లాడు తుం డడం కనిపిస్తుంది. ప్రధాన రహదారులపై వ్యాపారులు తోపుడు బండ్లను ఉంచి వ్యాపారా లు నిర్వహిస్తుంటారు. వీరిని వారించేవారు లేరు. రోడ్డుకు ఇరువైపు లా ఫుట్‌పాత్ లను ఆక్రమించుకున్నప్ప టికీ స్పం దించేవారు లేకపోవడం, మరీ ముఖ్యంగా పనిపాటా లేని వ్యక్తు లు రోడ్లపై తమ ద్విచక్ర వాహనాలు నిలిపి బాతాఖానీ కొడుతున్న దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. దీనికి తోడు భారీ వాహనాలు సైతం ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై నిలి పి ఉంచుతారు. వీటన్నింటిని పరిగణలోకి తీసు కొని ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపైనే ఉంది.

**నూతన సీఐకి సవాల్:** ఇక్కడి వ్యవహారాల నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరేష్‌బాబు సవాల్‌గా మారనున్నాయని పలువురు ప్రజాస్వామిక వాదులు గుర్తుచేస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు వేళ్లూనుకున్న నేపథ్యంలో వాటిని సమర్థ వంతంగా నియంత్రించడం కత్తిమీద సామేనని వారు అంటున్నారు. సీఐ నరేష్‌బాబు క్షేత్రస్థాయిలోని లోపాలను గుర్తించి అసాంఘిక కార్యకలాపాల కట్టడికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే తప్ప ప్రయోజ నం ఉండదని వారు సూచిస్తున్నారు. అలాకాకుండా మెతకవైఖరిని అవలంబిస్తే వాటిని నియంత్రించడం సాధ్యం కాదన్న వాదనను కూడా వారు వ్యక్తం చేస్తున్నారు.

## రాయచోటి తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పుల్లారెడ్డి

విశాలాంధ్ర–రాయచోటి : రాయచోటి తాసిల్దార్‌గా పుల్లారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంత రం పుల్లారెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు రైతుల భూ సమస్యలు స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులు సత్వరం పరిష్కరించేందుకు తాము శాయశక్తుల ప్రయత్నిస్తానని ఆయన తెలిపారు.

## సీఎంగారూ.. రాయల సీమ సమస్యలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర–వేంపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ సమస్యలపై దృష్టి సారించాలని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకనాడు రతనాల సీమగా పేరుగాంచిన రాయల సీమ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రాళ్ళ సీమగా మారిపోయిందన్నారు. రాయలసీమకు నవమోసాలు జరిగాయన్నారు. కనీసం ఇప్పుడైనా సీమ వాసి అయిన ముఖ్యమంత్రి సీమ సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతిపై చూపుతున్న శ్రద్ధ లో కనీసం పదవ వంతైనా సీమపై పెట్టాలన్నారు..విభజన చట్టం లో సెక్షన్ 46 ప్రకారం రాయలసీమకు ,ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ క్రింద కేంద్రం రు 24,350 కోట్ల నిధులు ఇవ్వాలి.ఇప్పటివరకు కేవలం రు 1050 కోట్లు ఇచ్చింది.మిగిలిన నిధులు తెప్పించి సీమను అభివృద్ధి చెయ్యాలి. 2. విభజన చట్టం లో 13వ షెడ్యూల్ ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం నిర్మించాలి.అన్ని హంగులు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం కాలేదు.దీనిపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలి.. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు ల్లో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చేయాలి.కానీ ఒక్కటి కూడా ఏర్పాటు కాలేదు. హై కోర్టును గానీ,కనీసం హైకోర్టు బెంచి ని గానీ సీమలో ఏర్పాటు చేయాలి..విభజన చట్టం లో సెక్షన్ 85 ప్రకారం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్ర ప్రదేశ్ లో ఏర్పాటు చెయ్యాలి. ఇప్పటికీ తెలంగాణా లోనే ఉంది. సీమకు తరలించే ఏర్పాటు చేయాలి.. జగన్నప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా కడప – రాయచోటి – బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ లైన్ పనులు నిలిచి పోయా యి. మ్యాచింగ్ గ్రాంట్ నిధులు వెంటనే విడుదల చేసి పనులు పునః ప్రారంభించాలి. రాయలసీమ లోనే వ్యవసాయ మోటార్లు ఎక్కువ.వ్యవసాయ మోటా ర్లకు మీటర్లు బిగించాలని జగన్ ప్రభుత్వం జీవో 22 జారీ చేసింది.ఈ జీవో ను వెంటనే రద్దు చేయాలి.. రాయలసీమకు ప్రాణాధారమైన తెలుగు గంగ,గాలేరు నగరి,హంద్రీ నీవా ప్రాజెక్టులకు నిధులు విడుదల చేసి త్వరగా పూర్తి చేయాలి..ఎగువ రాష్ట్రాలైన కర్నాటక అక్రమంగానిర్మిస్తున్న ఆల్మట్టి పెంపు,ఎగువ భద్ర,తెలంగాణా అక్రమంగా నిర్మిస్తున్న పాలమూరు రంగా రెడ్డి, డిండి ఎత్తి పోతల ప్రాజెక్టులను అడ్డుకోవాలి. భారత్ మాల పథకం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కృష్ణా నదిపై సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్యారేజితో కూడిన వంతెన నిర్మించే తట్లు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఆయన సూచించారు.

## అన్నదానం పవిత్రమైంది: సుగవాసి

విశాలాంధ్ర–రాయచోటి : అన్నదానం పవిత్రమైనదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. రాయచోటి పట్టడం కొత్తపేట శివరామాలయం వీధిలో పవిత్ర శ్రావణమాసం సందర్భంగా సోమవారం ఏనుగుల విశ్వనాథ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రసాదుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌బాబు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాల వల్ల పేద ప్రజలకు కడుపు నింపడం ఆనందదాయకం అన్నారు. అనంతరం శివ రామాలయంలో ప్రసాద్ బాబు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వీరయ్య విశ్వనాథులు ప్రసాద్‌బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన్నేరు రామాంజనేయులు, రవి, బసిరెడ్డి స్వామి, నాగార్జున, నాగేంద్ర, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ బోల్తా.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర–తొండూరు: కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటన తొండూరు మండలం ఇనగలూరు గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పులివెందుల నుంచి ముద్దనూరు వైపు కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ ఇనగలూరు గ్రామ సమీపంలో వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి. అదుపుతప్పి బోల్తా పడింది. వాహనంలో డ్రైవర్,క్లీనర్ మాత్రమే ఉండగా వారు సురక్షితంగా బయటపడ్డారు. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో డ్రైవర్ ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రతి రైతు ఈ -పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర– లింగాల: 2024 సంవత్సరానికి సంబంధించి ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి రమేష్ కోరారు. మండలంలోని లింగాల గ్రామంలో జరుగుతున్న ఈ –పంట నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని తెలియచేసారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది రాణి మరియు రైతులు పాల్గొన్నారు.

## హైత్రియ సిల్క్స్ శారీస్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:స్థానిక శివాలయం సెంటర్‌లో బిసి నాయకులు పట్టుపోగుల పుల్లయ్య గారి శ్రీ హైత్రీయ సిల్క్స్ శారీస్ షోరూంను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా సన్మానించారు. ఈ షోరూం మహిళలకు అవసరమైన అన్ని రకాల చీరెలు అందుబాటులో ఉంచామని యజమానులు తెలిపారు. ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## మూలన పడ్డ సంపద తయారీ సూచిక బోర్డులు

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలో ప్రభుత్వం చెత్తతో సంపద తయారి కేంద్రాలు ప్రతిష్టాత్మకంగా భావించి ప్రజలకు తెలియచేయడానికి ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేస్తే అధికారులు ప్రభుత్వ ఆచరణలను తుంగలో తొక్కి సూచిక బోర్డులు ప్రజలకు తెలిసే విధంగా ఏర్పాటు చేయకుండ వాటిన సచివాలయాల్లో ముల్నా ఉంచి ప్రజలకు తెలియకుండ చూస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంకు ఇదే ఉదాహరణ ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని ప్రజలకు తెలియ చేసే ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని దాని ద్వారా ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు తెలిసే ల చేయాలని కోరారు.

## ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమ వారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మురికి పనులను ప్రారంభిం చుటకు పారిశుద్ధ్య, ఇంజనీరు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలోని అక్రమ కట్టడాలు, పలు అభివృద్ధి పనులపై మున్సిపల్ కమీషనర్ రఘునాధ రెడ్డితో పాటు ఇంజ నీరింగ్ అధికారులతో కలిసి చర్చించారు. అదేవిధంగా కొర్రపాడు రోడ్డులోని మున్సిపాలిటి పెట్రోల్ బంక్ ప్రక్కన నిరూపయోగంగ ఉన్న స్థలాన్ని ఏ విధంగా మన్నికలోకి తీసుకురావాలని చర్చించారు. ఇంటి పనులు, జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం వచ్చే ప్రజల నుండి డబ్బును తీసుకోకూడదని హెచ్చరించారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి




విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : ఆగస్టు 7, 8 తేదీలలో కడప నగరంలో నిర్వహించనున్న ఎస్. ఎఫ్.ఐ జిల్లా ప్లీనరీ సమా వేశాన్ని జయప్రదం చేయాలని ఎస్. ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్, నగర కార్యదర్శి సోమిరెడ్డిపల్లె మనోజ్ పిలుపు నిచ్చారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక ప్రకాష్ నగర్ ఎస్.సీ బాలుర కళశాల హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి జిల్లా ప్లీనరీ సమా వేశం కరపత్రాలు వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.7,8 తేదీలలో కడప నగరంలో నిర్వహిం చనున్న ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయ కులు వినోద్, మల్లికార్జున, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామరాజు పల్లెలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి - సిపిఐ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమంలో జిల్లా జడ్పీ అధికారి వెంకటసుబ్బయ్యకి రామరాజు పల్లె గ్రామంలో పులివెందుల రోడ్డు లో ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకుడు కె.మునేయ్య అధికారులకు విన్నవించారు. వెంటనే అధికారులు ఆర్ అండ్ బి వారికి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు కే మునెయ్య మాట్లాడుతూ ఎన్నికల రెండు నెలల ముందు పులివెందుల రోడ్డులో కొత్తగా తారు రోడ్డు వేసి రామరాజు పల్లె గ్రామంలో ఉన్న స్పీడ్ బ్రేకర్లను తొలగించి కొత్త రోడ్డు వేయడం జరిగింది, అప్పటినుండి బిల్టప్ నుండి పులివెందుల రోడ్డులో వెళ్లే వాహనాలు రామరాజు పల్లిలో అతివేగంతో వెళ్లడం ద్వారా దాదాపు ఇప్పటికే 20, 30 ప్రమాదాలు జరిగినవి, అనేక మంది వృద్ధులు పిల్లలు మహిళలు గాయపడటం జరిగింది. రామరాజు పల్లె మీదుగా పులివెందులకు వెళ్లే వాహనాలు యూనివర్సిటీకి వెళ్లే వాహనాలు ఇంజనీరింగ్ కాలేజీల వాహనాలు, అనేక వ్యాపార విద్యాసంస్థలు వాహనాలు, ద్విచక్ర వాహనాలు అతివేగంతో వెళ్లడం ద్వారా గ్రామంలోని ప్రజలకు ఢీకొని కాళ్లు చేతులు విరగడం జరిగింది, అలాగే గ్రామంలో నాగార్జున మోడల్ స్కూల్ తయుబ్ ముస్లిం పాలిటెక్నిక్ కళాశాల అలాగే మండల పరిషత్ పాఠశాల అంగన్వాడీ కేంద్రాలు, రీజినల్ ఆరోగ్య కేంద్రం కలవు, ఇంత రద్దీగా ఉండే రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతూ రామరాజు పల్లె ప్రజలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కావున గ్రామంలో మొదటగా, చివరగా స్పీడ్ బ్రేకర్లను పులివెందుల రోడ్డులోని రామరాజు పల్లెలో ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అధికారుల దృష్టికి వారు తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఏసురత్నం, వసంతయ్య పాల్గొన్నారు.

# బి.మఠం తాహశీల్దారుగా దామోదర్ రెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల రెవెన్యూ తాహశీల్దారుగా దామోదర్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. అట్లూరు మండలం తాహశీల్దారుగా సార్వత్రిక ఎన్నికలలో ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులతో ఉత్తరాలతో కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్లి తిరిగి అట్లూరు నుండి బ్రహ్మంగారి మట్టానికి జిల్లా కలెక్టర్ ఉత్తరాల మేరకు బ్రహ్మంగారిమఠంలో బాధ్యతలు చేపట్టారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకుని అనంతరం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయనకు మండల డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్ సర్వేయర్ రమేష్ రెడ్డి టౌన్ ఇంచార్జ్ విఆర్ఓ వినయ్ స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలో గతంలో పని చేసి తిరిగి మళ్ళీ బ్రహ్మంగారి మఠానికి రావడం బ్రహ్మంగారి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు, ముడమాల పోలిరెడ్డి శ్రీ యపురెడ్డి శ్రీనివాసరెడ్డి విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి ఓబుల రెడ్డి ఆయనకు పూలమాలతో సత్కరించారు. వీఆర్వోలు కూడా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు మహేశ్వర్ రెడ్డి జయరాములు, చంద్రశేఖర్ నవీన్ ఆఫీస్ సిబ్బందివీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలసిన పులెల రమేష్ బాబు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను మంగళగిరి తెలుగుదేశంపార్టీ కేంద్ర ప్రధాన కార్యాలయంలో టిడిపి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు పులెల రమేష్ బాబు (రైల్వేకోడూరు) ముఖ్యమంత్రి ని కలసి పూలబొకి అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ బాబు ను చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. నియోజకవర్గ పరిస్థితులను వివరించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేసులతో ఇబ్బందులు పడిన వారికీ పార్టీలో, నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఆరాచక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మిమ్మలను నంద్యాల నుంచి అక్రమంగా జైలుకు తరలించిన సమయంలో రోడ్లపైకి వచ్చి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పోలీసులతో వాగ్వాదానికి దిగి లాఠీ దెబ్బలు తిని జైలుకెళ్లామని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.గత 5 సంవత్సరాలలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన నిజమైన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు గుర్తించాలని కోరారు. వీటిపై చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ను,మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ను కలసి పూలబొకి అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. చిట్వేల్ క్రిస్టియన్ మండల అధ్యక్షులు అద్భుత కుమార్,శంకర్ రాజు తదితరులు ముఖ్యమంత్రి ని కలిశారు.

# ఘనంగా జానపద ఉత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణం లోని ప్రముఖ అగస్త్యేశ్వరాలయంలో సోమవారం ప్రపంచ జానపద కళా దినోత్సవం సంధర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి కలకల రెడ్డప్ప, అధ్యక్షులు రంగసాని సహదేవ నాయుడు, గౌరవ మండలి, జానపద కళల పరిశోధ కులు డా.మూలే రామమునిరెడ్డిలు ఘనంగా జానపద ఉత్సవములను నిర్వహించారు. మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో మాసోత్సవ సంబరాలు ఆగస్టు 1వ తేది నుండి 31వ తేది వరకు నిర్వహిస్తారని అన్నారు. ఈఓ అండ్ సహాయ కమీషనర్ శంకర్ బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కావున భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించి ఈ జానపద ఉత్సవములను తిలకించారు.

## అలరించిన జానపదోత్సవం

ప్రపంచ జానపద కళా దినోత్సవంలో భాగంగా "మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి" వారి ఆధ్వర్యంలో మాసోత్స వాలలో భాగంగా సోమవారం పట్టణంలోని అగస్త్యేశ్వ రాలయం (శివాలయం) లో వైభవంగా జరిగింది. జానపద కళల పరిశోధకులు, విధ్వాన్ డా.మూలె రామమునిరెడ్డి స్వాగతం పలికారు. కార్యక్రమానికి బోర్డు సభ్యులు, వైస్‌చైర్మెన్ మల్లికార్జున్ రెడ్డి హాజరయ్యారు. కార్యదర్శి కలకట రెడ్డప్ప ప్రార్ధనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. జనవిజ్ఞాణ వేదిక సభ్యులు చంద్రశేఖర్, మైదుకూరు నుండి జానపద గాయకులు, చలమయ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళా కారులందరికి శాలువాలతో కార్యదర్శి రెడ్డప్ప, డా.రామమునిరెడ్డి సన్మానిం చారు. అనంతరం చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజీలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలను మెప్పించేలా విధులు !

### బాధ్యతలు స్వీకరించిన తాహసీల్దార్ శోభన్‌బాబు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వివిధ పనులపై కార్యాలయా నికి వచ్చే ప్రజలతో మమేకమై విధులు నిర్వహించడం ద్వారా వారి మన్ననలు పొందా లని మండల తాహసీల్దార్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన శోభన్‌బాబు పేర్కొన్నారు. వచ్చీ రాగానే తాహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందితో సమా వేశం కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఆయన వారికి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యాల యాన్ని సందర్శించే ప్రజలకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వడంతో పాటు చేయలేని పనులపై వారికి తగిన వివరణ ఇవ్వడం ద్వారా వారు అసంతృప్తికి గురికాకుండా చూడాలని ఆయన ఉద్బోదిం చారు. ముఖ్యంగా రైతుల అంశంలో జాగురూకతతో నిబంధనల మేరకు ప్రతి ఒక్క రూ విధులు నిర్వహించాల్సి ఉందన్నారు. తాహసీల్దార్ శోభన్‌బాబు తనదైన శైలిలో కిందిస్థాయి ఉద్యోగులు, సిబ్బందితో మమేకం కావడం జరిగిందని వారు చర్చించుకోవడం కనిపించింది. బాధ్యతలు స్వీకరించిన శోభన్‌బాబును పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### సినిమాను వీక్షించిన నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల గ్రామానికి చెందిన కృష్ణవంశీ అలనాటి రామచంద్రుడు సినిమాలో మొట్టమొదటిసారిగా హీరోగా నటించి పోరు మామిళ్లలోని దేశాయి మహల్‌లో సినిమాను వీక్షించే దానికి మాజీ ప్రభుత్వ సలహాదారు పొట్టి రెడ్డి నాగార్జున్‌రెడ్డి, హుస్సేన్ పీరా, దానిశెట్టి ఓబయ్య, సీతారాం రెడ్డి, లక్కినేని ఓబయ్య, ప్రదీప్ ఇక వారి వెంట సినిమాను చూడడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ మన పోరుమామిళ్ల గ్రామానికి చెందిన బుచ్చయ్య. రంగమ్మ మనవడు కృష్ణవంశీ ఒక మంచి చిత్రానికి హీరోగా నటించడం ఈ ప్రాంత ప్రజలందరికీ చాలా సంతోషంగా ఉందన్నారు. సినిమా కూడా తండ్రి కూతుర్ల బంధాన్ని ప్రేమను తెలుపుతూ నిర్మించిన కుటుంబ కథా చిత్రం సినిమా కూడా బాగుందని ఇక్కడి ప్రజలందరూ కూడా ఈ సినిమాను చూడాలని మరి హీరోగా నటించిన కృష్ణవంశీ మరెన్నో సినిమాలకు హీరోగా రావాలని అతనికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆశీస్సులు ఉండాలని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగింది.

### అర్జిదారుని సమస్యలను న్యాయ పద్ధతిలో పరిష్కరించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అర్జీదారునిచే వచ్చినటు వంటి సమస్యలను అధికారులు సమస్యలను న్యాయ పద్ధతిలో పరిష్కరిం చాలనీ ఇన్చార్జి కమిషనర్ మరియు అడిషనల్ కమిషనర్ కే రాకేష్ చంద్రం అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిం చు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును సోమవారం కడప నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నగరపాలక శాఖ అధికారులు మరియు అధికారులతో కలిసి నిర్వహించా రు. అర్జిదారునిచే వచ్చి నటువంటి సమస్యలను అధికా రులు వారికి కేటాయిం చిన సమయానికి సమస్యలను న్యాయ పద్ధతిలో పరిష్కరిం చి నివేదికను సమర్పించ వలసిందిగా శాఖాధిపతులకు ఆదేశించారు. అందులో భాగంగా వచ్చిన మొత్తం 26 అర్జీలను త్వరగా తిను పూర్తి చేయాలని ఆదేశించారు.

# వంద శాతం ఉద్యోగ అవకాశాలకు కృషి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండటం అనేది క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులతో ముడిపడి వుంటుందని కందుల విద్యాసంస్థలు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. సోమవారం కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం (బీటెక్ తరగతుల ప్రారంభం) సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు కాస్త బాధ్యత కలిగి యాజ్యమాన్యం ఇచ్చే అవకాశాలు అందిపుచ్చుకోవాలని , కాలేజ్ క్రమశిక్షణ లో కాస్త కటినంగా ఉంటుందని , తల్లి తండ్రులు సహకరిం చాలని కోరారు. వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వృత్తి నైపుణ్య అభివృద్ధి కోర్సుల పై అవగాహన పెంచుకోవాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవతీ మహేష్ సీనియర్ సాఫ్టవేర్ ఇంజనీర్ ఇన్ వీసా ప్రైవేట్ లిమిటెడ్. మాట్లాడుతూ ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా సమాజములో జరుగుతున్న అనేక సమస్యలను ఏకరువు పెట్టారు. అప్రమత్తత అవసరం అని తెలిపారు. కరస్పాండెంట్ కే రాజేశ్వరి మాట్లాడుతూ కళాశాలను ఎంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్.ప్రసాద్, సీనియర్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ రాయపాటి నాగరాజు , అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్ కుమార్ వివిధ విభాగాధిపతులు , కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్స్ వీర శంకర్, అడ్మిషన్స్ డీ న్ కిషోర్ కుమార్ మరియు విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలో వున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిఆర్ఓ సత్యనారాయణ కు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ జిల్లా ఆర్ఐఓ కృష్ణప్ప కు విద్యార్థినుల సమస్యలు పట్ల అనేక మార్లు తెలియజేసినప్పటికి ఎలాంటి స్పందన లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కళాశాలను తానికి చేసిన సందర్భాలు కూడా లేవన్నారు. వెంటనే సమస్యల పట్ల ఆరా తీసి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాక విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ హైస్కూల్లో ఉన్న మరుగుదొడ్లు వాడుకోవడం ద్వారా అక్కడ వున్న విద్యార్థులకు సరిపోకవారు కూడా ఇబ్బందికరంగా వుందన్నారు. ఆ మరుగుదొడ్లలో కూడా నీటి సాయుకర్యం సరిగ్గా లేదన్నారు. కళాశాలలో సానిటరీ ప్యాడ్స్ బర్నింగ్ మిషన్ ఉన్నప్పటికీ విద్యార్థులకు అవగాహన కల్పించకుండా నిరుపయోగంగా పక్కన పడేసిన పరిస్థితి వుందన్నారు. ప్రిన్సిపాల్ కూడా సమస్యల పట్ల సక్రమంగా స్పందించడం లేదన్నారు. విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఎవరికి చెప్పుకోలేక పోతున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరేష్, చందు, గురునాథ్, విష్ణు పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామి ఆలయ పవిత్రతను కాపాడండి

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలోని పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి ఆలయ పవిత్రతను అధికారులు కాపాడాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, గండి దేవస్థానం మాజీ చైర్మన్ వడ్డకుంట రాజారావులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గండిలో జరిగే శ్రావణ మాస వారోత్సవాలు సందర్భంగా వేసిన ఆహ్వాన పత్రికలను గండి ఇఓ ముద్రిం చడం జరిగిందని చెప్పారు. అయితే ఆ ఆహ్వాన పత్రికల్లో సిఎం చంద్రబాబు నాయుడు, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫోటోలు ముద్రించకపోవడం దారుణమన్నారు. గండి ఇఓ ఆలయ ప్రధాన అర్చకులు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గండి దేవస్థానానికి మంచి అధికారిని వేయాలని ముఖ్యమంత్రి దృష్టి కూడా తీసుకువెళ్తామని చెప్పారు. అదేవిధంగా అర్చకులను కూడా ఇతర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలకు మార్చాలని డిమాండ్ కోరారు. గండి దేవస్థానంలో అర్చకులు చెప్పిందే వేదంగా మారిందని చెప్పారు. గతంలో గండి దేవస్థానంకు ఇఓగా పని చేసిన అధికారి నిత్యానందానానికి దాదాపు రూ 4 కోట్లు వరకు దాతల సహకారంతో వసూలు చేశారని అ డబ్బులను కూడ బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగిందని చెప్పారు. అయితే ప్రస్తుతం ఉన్న ఇఓ, అర్చకులు అ డబ్బులు హరతి కర్పూరంలాగ అయిపోతా యని గండిలో పని చేసే సిబ్బంది, మరికొందరు అర్చకులే చర్చించుకోవడం శోచనీయం అన్నారు. . గండికి వచ్చే భక్తులు హారతి పళ్లెంలో వేసే డబ్బులు లక్షల రూపాయలు వస్తున్నట్లు చెప్పారు. అ హరతి పళ్లెం డబ్బులను అర్చకులు తీసుకోవడం జరుగుతున్నదని చెప్పారు. లక్షల రూపాయలు హరతి పళ్లెం డబ్బులను అర్చకులు గండి కొట్టుతున్నట్లు చెప్పారు. హరతిపళ్లెం డబ్బులను హుండిలో వేయాలని జీవో ఉన్నప్పటికీ అ జీవోను ఇఓ తుంగలో తొక్కడం జరిగిందని చెప్పారు. అలాగే అర్చకులు ఇంట్లోనే పెట్టుకొని తాయిత్తులు విక్రయాలు చేస్తున్నారని చెప్పారు. దేవస్థానం తరపున తాయత్తులను విక్రయాలు చేసుకోకుండా అర్చకులు విక్రయించుకొని డబ్బులు సంపాదిస్తున్నారని ఆరోపించారు. గండి దేవస్థానా న్ని సొంత ఆస్తి లాగా అర్చకులు భావిస్తున్నట్లు చెప్పారు. గండిలో పనిచేసే అర్చకులు కోట్లు రూపాయల ఆస్తులను సంపాదించారని చెప్పారు. అర్చకులు సంపాదించిన ఆస్తులపై కూడ విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. గతంలో ఆలయ అభివృద్ధికి పాటుపడిన ఈవో ముకుందా రెడ్డిని మార్చేందుకు గండిలో పని చేసే అర్చకులు దాదాపు 20 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు భక్తులు కూడా చర్చించుకోవడం గర్హనీయం అన్నారు. గండి దేవస్థానం అభివృద్ధికి పాటు పడే మంచి అధికారిని నియామకం చేపట్టడంతో పాటు అర్చకులను మార్చాలని కోరారు. విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు పాపిరెడ్డి శ్రీనువాసులు, బ్రహ్మానందరెడ్డి, వేమ కుమార్ పాల్గొన్నారు.

## మినుముపంటను దున్నేశారు

### వర్షం లేక ఎండిన పంట

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన మినుముపంటను తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా సదరు రైతులు ట్రాక్టర్ల సాయంతో దున్నేశారు. ఈ మారు 120 హెక్టార్లలో ఈ పంట సాగైంది. అయితే సకాలంలో వర్షాలు కురవక పోవడంతో పంట నిట్టనిలువునా ఎండిపోయింది. ఆదివారం రైతు క్రిష్ణయ్య ట్రాక్టర్‌తో మినుముపంటను దున్నేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. పంట సాగుకోసం ఎకరాకు రూ.15 నుండి రూ.20వేలు ఖర్చు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు పెట్టుబడి పూర్తిగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన వినతి చేశారు.

## బి.కోడూరు తాహసీల్దార్‌గా షేక్ మహ్మద్ అలీఖాన్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కడప జిల్లా బి.కోడూరు మండల తాహసీల్దార్‌గా షేక్ మహ్మద్ అలీఖాన్ బాధ్యతలు చేపట్టారు. ఆయనను కలిసేందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు కలిసి తాహసీల్దార్‌ను పూల మాల, శాలువతో సన్మానించారు. అనంతరం తాహసీల్దార్ మీడియాతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నిక లకు ముందు చెన్నూరు తాహసీల్దార్‌గా పనిచేశాను. ఎన్నికల నిమిత్తం వేరే జిల్లాకు వెళ్లి ప్రస్తుతం బదిలీపై బికోడూరు తాహసీల్దారుగా నియమితులయ్యానన్నారు. బికోడూరు మండలంలో ఉన్న రైతులకు ఏ సమస్య ఉన్నా కూడా మా దగ్గరకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని ఎవరిని కూడా ఇబ్బంది పెట్టమన్నారు.

## పోరుమామిళ్ల తాహసిల్దార్‌గా చంద్రశేఖర్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల తహసీల్దార్‌గా ఎన్.చంద్రశేఖర్ సోమవారం భాద్యతలు స్వీకరించారు. ఈయన పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలం నుంచి పోరుమామిళ్లకు బదిలీపై వచ్చారు. భాద్యతలు తీసుకొన్న వెంటనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి విధులపట్ల దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి అన్నారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం పనికిరాదన్నారు.

## విద్యుత్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - మైదుకూరు : విద్యుత్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి ప్రజలకు సమాచారం అందించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ భరణి కృష్ణ అన్నారు. సోమవారం స్థానిక విద్యుత్ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 కెవి, 11 కెవి అంతరాయాలను వెంటనే పరిష్కరించి వినియోగదారులకు విద్యుత్ సమస్యలు తీర్చాలన్నారు. ప్రతి ఒక అధికారి ఫోన్ కాల్స్ లో అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫోన్ కాల్స్ వెంటనే స్పందించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్ కాలిపోకుండా ముందస్తుగా ట్రాన్స్ఫార్మర్లపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. సమస్యలను పరిష్కరించకపోతే అధికారుల మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్స్ కు పరిష్కారం చూపాలని ఆదేశించారు.సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం ఎదురుగా స్పీడ్ బ్రేకర్ ఏర్పా టుకు నేషనల్ హైవే అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం సాయంత్రం నేషనల్ హైవే అధికారులు జెసిబి యంత్రంతో రోడ్డు పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే ఇంజనీర్ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి విజ్ఞప్తి మేరకు ఉన్నతాధి కారులతో చర్చించి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రొద్దుటూరు రోడ్డు నందుగల డిఎస్పి కార్యాలయం ఎదురుగా ఉన్న పరిసరాలలో రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ అధికంగా ఉండటంతో ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. నేషనల్ హైవే అధికారులు ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయడంతో జమ్మలమడుగు పుర ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

### ..ఘన నివాళులు

**(మొదటి పేజీ తరువాయి)** ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులు బంధువులు పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

**వెంకటసుబ్బయ్య మృతికి సంతాపం తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు :** పాతకాలపు కమ్యూనిస్టు నేత కామ్రేడ్ వెంకటసుబ్బయ్య మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆయన కుటుంబానికి ప్రగాఢమైన సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఓబులేసు ఒక ప్రకటనలో తెలిపారు.

### ..ప్రభుత్వ ప్రకటన

**(మొదటి పేజీ తరువాయి)**సంబంధించి వైసీపీ ప్రభుత్వం కేవలం సెంటుకు మాత్రమే అందజేసి ఆ మేరకు పట్టాలు కూడా అందించింది. అయితే సెంటు భూమిలో ఏమి ఇల్లు వస్తుందన్న నిరాశతో అనేకమంది పేదలు ఇళ్ల నిర్మాణాలకు సుముఖత చూపలేదు. అంతేకాకుండా ప్రభుత్వం కేవలం 1.80 లక్షలు మాత్రమే ఇంటి నిర్మాణానికి కేటాయించడంతో దానితో ఇంటి నిర్మాణం ఎలా జరుగుతుందని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. జగనన్న కాలనీలలో లబ్ధిదారులు కొందరు నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. మరికొందరు వివిధ దశల్లో నిర్మాణాలు ఉన్నాయి. జగనన్న కాలనీలలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు వస్తాయా రావా అని లబ్ధిదారులు భయపడుతున్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు చెల్లించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## వరద ప్రమాదాలను గుర్తించి బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి :మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వరద ప్రమాదాలను గుర్తించి తక్షణం రెడ్డివారిపల్లి బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని వైసిపి మాజీ ఎమ్మెల్యే కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వైసిపి నాయకులతో కార్యకర్తలతో కలిసి బ్రిడ్జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో భారీ వరదల వలన జరిగిన ప్రాణనష్టం, ధననష్టం గుర్తించి శాంతినగర్, నరసరాంపేట, ఉంగరాలనగర్, గాండ్లవీధి, ధర్మాపురం ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరదనీరు సాఫీగా పోవడానికి గుంజన వెంబడి చెత్త చెదారం, కంపచెట్లను తొలగించి ప్రమాదాలను నివారించాల న్నారు. నియోజకవర్గంలో 1600 కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 15 కోట్ల రూపాయలతో రెడ్డివారిపల్లి బ్రిడ్జి పనులను చేపట్టా మన్నారు.పనులు కూడా వేగవంతం చేశామన్నారు. కూటమి హయాంలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యంగా జరుగుతు న్నాయన్నారు. అభివృద్ధిని పక్క న పెట్టి వైసిపి కార్యకర్తలపైన, నాయకులపైన అక్రమ కేసులు బనాయిం చడానికే పని చేస్తున్నారని విమర్శించారు. జైలుకైనా వెళతాం కానీ అక్రమ కేసులకు భయపడం అని హెచ్చరించారు. ఆక్రమ కేసులన్నింటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. 2029 లో కూటమికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని హెచ్చరించారు.మండల పరిషత్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్ బాబు, కార్పోరేషన్ డైరెక్టర్ గునిశెట్టి రమేష్ బాబు, ఎంపిటిసి లు బండారు మల్లిఖార్జున, ఆంజనేయులు,రౌఫ్, సర్పం చ్ ఆర్ వి రమణ, నాయకులు భూంపల్లి నాగరాజు, మల్లు కృష్ణా రెడ్డి, డివి రమణ,దామర్ల సిద్దయ్య,దమ్ము రఘు, గూండాల రవి తదితరులు మాజీ ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

## జోరుగా జనసేన సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలం కాజీపల్లె ఎస్టీ కాలనీలో సోమవారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి పేద బలహీన బడుగు వర్గాలు ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత నమోదు క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు. రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ నేతృత్వంలో సభ్యత నమోదు దాదాపు సోమవారం రాత్రికి, 6000 సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరిగే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం. ఈ సందర్భంగా మాధవరంమేజర్ గ్రామపంచాయతీ కూటమి నేత దేరంగుల శ్రీకాంత్ మాట్లాడుతూ పేద, బలహీన వర్గాలు వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్రియాశీలక సభ్యత్వం తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ రెడ్డి కొండయ్య సోమేశులు ఆ ప్రాంతవాసులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని ఎమ్మెల్యే దాసరి సుధమ్మకు వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో యస్సీ వర్గీకరణ ను వ్యతిరేకించాలని యస్సీ వర్గీకరణ వలన మాలలకు కలిగే నష్టాలను ప్రభుత్వం దృష్టి కి తీసుకుపోవాలని న్యాయ పోరాటంలో భాగస్వామ్యం కావాలని బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధమ్మను కోరారు. ఈ సందర్భంగా పల్లెకొండు సంపత్ మాట్లాడుతూ వర్గీకరణ అనేది పూర్తి గా రాజ్యాంగ విరుద్ధం రాష్ట్రంలో ఉన్న యస్సీ ఉప 56 కులాలు దేశంలో ఉప కులాలు 1126 వీటిని కేవలం రాజకీయ ప్రాధాన్యత తో విడదీయాలనుకోవడం దారుణం అని వర్గీకరణ జరిగితే మాలలకు తీరని అన్యాయం జరుగుతుంది అని. యస్సిలకు వున్న 15 శాంతం రిజర్వేషన్ 11 శాంతం మాత్రమే అమలులో ఉందని ప్రస్తుతం జనాభా పెరిగింది గనుక యస్సి రిజర్వేషన్ శతన్ని పెంచాల్సింది పోయి కుటిల రాజకీయం తో యస్సి ల మధ్య చిచ్చు పెట్టడనికి ఈ తీర్పు దోహద పడుతుంది అని తెలిపారు. ప్రతి నియోజకవర్గం లోని మాల మంత్రులు , ఎమ్మెల్యేలు జాతి ప్రయోజనం కాపాడాలని వర్గీకరణ ను అడ్డుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో జై భీమ్ మాల మహాసేన ప్రతినిధులు శ్యాంసున్, జార్జీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం ఏర్పాటుకు కసరత్తు

విశాలాంధ్ర - సుండుపల్లె : పీలేరు డిపో నుండి సుండుపల్లె మీదగా రాజంపేటకు బస్సు సౌకర్యం కల్పించుటకు సోమవారం పీలేరు డిపో మేనేజర్ బండ్ల కుమార్, అసిస్టెంట్ మేనేజర్ సుబ్బమ్మ రోడ్డును పరిశీలించారు. రవాణా శాఖ మంత్రి ఆదేశాల మేరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగా రెండవ సారి రూట్ ట్రయల్ రన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట్రామరాజు, రైతు సంఘం సేవ మిత్ర అధ్యక్షులు సుబ్బరామ రాజు, జనసేన నాయకులు రామ శ్రీనివాస్, నియోజకవర్గ హెచ్ఆర్ ఎస్సి ఉపాధ్యక్షులు ఆనంద రెడ్డి, సానిపాయి సర్పంచ్ నేతి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసి ఎన్నికలకు సహకరించాలి

విశాలాంధ్ర - సుండుపల్లి : ప్రశాంతంగా ఎస్ఎంసి కమిటీ ఎన్నికలను నిర్వహించాలని తాసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు సోమవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల టి.సుండుపల్లిలో యస్.యం.సి సమావేశం నిర్వహించారు. యం. ఈ.వో. 2, యం.రవీంద్ర నాయక్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దోహద పడతాయని పాఠశాల కమిటీ చైర్మన్,వైస్ చెర్మెన్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించా లని తాసిల్దార్ సూచించారు. యం.పి.డి .వో అమర్నాథ్ పాఠశాల అభివృద్ధికి తోడ్పడే యస్.యం.సి ఎన్నికలు అవసరం అని అన్నారు. యస్ ఐ. ఎన్నికలు సజావుగా జరగడానికి సమస్యాత్మక పాఠశాల యందు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులకు అధికారులకు ధన్యవాదములు తెలియచేసారు.

# .. ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**(మొదటి పేజీ తరువాయి)** అనాడు అమలులో ఉన్న ఆనవాయితీలను అనుసరించి నీటిని కేటాయించారు. 1969 సెప్టెంబర్ 30కు ముందు వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న మరియు కేంద్ర జలసంఘం వారి ఆమోదంతో నిర్మాణంలో ఉన్న అన్ని ప్రాజెక్టులకు ప్రథమ ప్రాధాన్యతను కల్పించి నీటిని కేటాయించారు. కర్నాటక రాష్ట్రం లేవనెత్తిన పరీవాహక ప్రాంతాల నిష్పత్తిలో నీటిని కేటాయించాలని కోరిన కోర్కెను ట్రిబ్యునల్ నిర్ద్వందంగా తిరస్కరించింది. ఈ నేపధ్యంలో మన రైతాంగం పక్షాన ఈ క్రింది అంశాలను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు ఉంచాలి. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 2014 మరియు గత ట్రిబ్యునల్స్ వారి తుది ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఏవిధమైన అనుమతులు లేకుండా తెలంగాణాప్రభుత్వం నిర్మిస్తున్న మరియు నిర్మించాలని తలపెట్టిన ప్రాజెక్టులు, ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఫేజ్-2, వలన దిగువ రాష్ట్రమైన మన ఆంధ్రప్రదేశ్కు జరిగే అనర్ధాలను ట్రిబ్యునల్ వారికి నివేదించవలసి ఉన్నది. అలాగే, శ్రీశైలం ప్రాజెక్టు దిగువన నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి, తెలంగాణా 99 టి.యం.సిల నీటిని మరియు ఆంధ్రప్రదేశ్ 33 టి.యం.స్ల నీటిని వినియోగించుకోవలసి ఉన్నది. కాని, మన రాష్ట్రానికి రావలసిన 33 టి.యం.సిల నీరు, ముఖ్యంగా 3.4 జోన్లకు ఏ సంవత్సరంలో కూడా నీరందని పరిస్థితిని వివరించవలసి ఉన్నది. ఎగువ రాష్ట్రాలైన, మహారాష్ట్ర, కర్నాటక మరియు తెలంగాణా రాష్ట్రాల వర్షపు నీటిని నిలువ చేసుకొనే విధానాలను అమలుపర్చటం వలన మనకు సకాలంలో నీరు లభించని పరిస్థితిని వివరించవలసి ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కృష్ణా-గోదావరి నదులకు చివరి రాష్ట్రమైనందున, అటు వరదల వలన మరియు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినపుడు, రైతాంగం నష్టపోయే పరిస్థితులను గమనించి తగిన పరిహారాన్ని అందచేయటానికి తగిన సూచనలను ఇవ్వవలసిందిగా ట్రిబ్యునల్ను కోరవలసి ఉన్నది. గత కొన్ని సంవత్సరాలలో ఎగువనున్న రాష్ట్రాలు అంతర్ రాష్ట్ర జల వివాదాల చట్టం 1956, మరియు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 2014కు వ్యతిరేకంగా నిర్మిస్తున్న మరియు నిర్మించిన ప్రాజెక్టుల నీటి వినియోగాన్ని ఆయారాష్ట్రాలకు కేటాయించిన నీటి పరిమాణముల నుండి మాత్రమే నీటి వినియోగం కేటాయించవలసిన అవసరాన్ని తెలియచేయాలి. గోదావరి నది నీటిపంపిణీ విషయం చర్చించేందుకు ఉభయ రాష్ట్రాల మధ్య ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి. శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులు అమలు చేసి తెలంగాణ, కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలి అని వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి, పి భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి మనోహర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి.వేణు గోపాల్, బాదుల్లా, బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి సి సుబ్రమణ్యం, రైతు సంఘం యానాదయ్య, బాలచంద్రయ్య, రామ్మోహన్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, కొండయ్య, ఏఐఎస్ఎఫ్ వలరాజు, శివ శంకర్, ఏఐవైఎఫ్ దస్తగిరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతికించండి

### మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మాలమహానాడు ధర్నా

**విశాలాంధ్ర-మదనపల్లె:** సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా సోమవారం మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమాల సుదర్శనం ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా వర్గీకరణ జరగాలని మాదిగ సామాజిక వర్గం వర్గీకరణ నాహేతుకమైనది కాదని, దళితులని విడదీయడం మే గాక ఓట్ల రాజకీయం రాజ్యాంగ విరుద్ధమని మాల సమాజికవర్గం పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓట్ల రాజకీయాలతో మాల మాదిగల్ని నిట్టనిలువున చీల్చడం జరిగిందన్నారు. మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయు పీవి రావు, చెన్నయ్యలు సుప్రీంకోర్టుకు వెళ్లి 2004లో ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని తీర్పు పొందడం జరిగిందన్నారు. నేడు ప్రధాని మోడీ అధికార దర్పంతో తిమ్మని బొమ్మని చేసి వర్కింగ్ చేస్తే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. మనువాద తీర్పుపై దేశవ్యాప్తంగా మాలలు ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకిస్తున్నారన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం

**విశాలాంధ్ర-రామసముద్రం:** తమిళనాడు రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రామ సముద్రం మండల రైతు మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. మండలంలోని ఊలపాడు పంచాయితీ భూసాని కురప్పల్లికి చెందిన చంద్రప్ప (55) తాను పండించిన కాలిఫ్లవర్ పంట విక్రయించేందుకు తమిళనాడు రాష్ట్రం చెన్నైకి టెంపోలో ఆదివారం సాయంత్రం బయలుదేరాడు. ఈ నేపథ్యంలో రాణి పేట వద్ద ప్రమాదవశాత్తు టెంపో బోల్తా పడింది. దీంతో రైతు చంద్రప్ప సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మంత్రి చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం

**విశాలాంధ్ర - సంబేపల్లి :** రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో సంబేపల్లి మండలం శెట్టిపల్లే గ్రామం పాలెంగడ్డ పాపన్న గారిపల్లె ప్రజలకు శాశ్వత మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. గ్రామంలో గత కొన్నేళ్లుగా ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు ఈ సమస్యను గ్రామస్తులు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకొని రాగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్తబోరును వేపించడం జరిగింది. త్వరితగతిన వారి సమస్యని తీర్చినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## స్వీపర్స్‌కు పెండింగ్ వేతనాలు చెల్లించాలి: ఏఐటియూసి

**విశాలాంధ్ర- కడప రూరల్ :** ప్రభుత్వ పాఠశాలలో గత 4 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్పందన కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడానికి గత 5 సంవత్సరాలు పైబడి 6000/-రూ వేతనంతో ఆయాలుగా (స్వీపర్లుగా ) నియమించారని వీరికి అమ్మఒడి నిధుల నుంచి వేతనాలు చెల్లిస్తున్నారని వీరు చేసే పని పారిశుధ్య కార్మికుల కన్నా ఎక్కువగా ఉన్నదని స్కూలు తెరిచినప్పటి నుంచి మూసే వరకు అక్కడే ఉంటున్నారని పారిశుద్ధ కార్మికుల వేతనం వర్తింపజేసి కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రతి వందమంది విద్యార్థులకు ఒక స్కూల్ స్వీపర్ ఉండే విధంగాను బడ్జెట్ యందు తగిన నిధులు కేటాయించి నెలనెలా వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వీపర్స్ యూనియన్ నాయకురాళ్లు నాగలక్ష్మి, భారతి, వెంకటమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఇన్‌చార్జి మండల పర్యటన



**విశాలాంధ్ర- పెద్దమండ్యం :** మండల ఎంపీడీవో కార్యాలయంలో ఇప్పటికీ గత ప్రభుత్వ దౌర్జన్య విధానాలను కొనసాగిస్తున్నారూఅని ప్రజలు తెలియజేయడంతో సమస్యలపై ఎంపీడీవో అధికారిని నిలదీసిన పోతుల సాయినాథ్ ప్రజలకు ఇబ్బందులు లేకుండ చూడాలన్నారు. సచివాలయాల్లో ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు పోతుల సాయినాథ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమండెం మండల మాజీ టీడీపీ అధ్యచ్చుడు ప్రసాద్ ఎంపీటీసీ రుక్మనంద రెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు: శంకర, సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి, తెలుగు దేశం నాయకులు, జనసెన నాయకులు ధనఆంజ నేయులు, తోటకిరణ్ కుమార్ బీమయ్య, దండి రవీంద్ర, వడ్డీపల్లె పెద్దారెడ్డప్ప నాగూర్ వలి,అశ్రఫ్ ,రామూర్తి, ప్రదీప్ ప్రభాకర్ రెడ్డి మరియుపెద్దమండ్యం మండలం జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి కృషి :సబ్ కలెక్టర్

**విశాలాంధ్ర-మదనపల్లి :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు గ్రీవెన్స్ సెల్ నిర్వహించి, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ చాలామంది రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను అర్జీల రూపంలో అందజేశారన్నారు. ఇటీవల సబ్ కలెక్టర్ కార్యాలయంలో పలు రికార్డులు దగ్ధం కావడంతో చాలామంది ప్రజలు తమ భూములకు సంబంధించిన రికార్డులను తీసుకొచ్చి అర్జీలకు జత చేసి అందజేస్తున్నారన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజలు 145 మంది వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందజేశారన్నారు. ఈ ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్నా నేరుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసి అర్జీలు అందజేయవచ్చునని ఆయన సూచించారు.

## పశువుల షెడ్లకు దరఖాస్తులు ఆహ్వానం

**విశాలాంధ్ర-ఒంటిమిట్ట :** పశువుల షెడ్ల నిర్మాణం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఒంటిమిట్ట పశుసంవర్ధకశాఖ ఏడీఏ వై.ఉమ రైతులను విజ్ఞప్తి చేశారు. పశువులు, గొర్రెలు, కోళ్ల షెడ్ల నిర్మాణాలకు గాను లక్ష 15వేలు నుంచి లక్ష 32వేల వరకు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇందులో పదిశాతం రైతులు తమ వాటా చెల్లించాలన్నారు. సొంతస్థలంఉన్న వారు ఈషెడ్లకోసం దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఒంటిమిట్ట పశువైద్యశాలను సంప్రదించాలని కోరారు.

## విద్యార్థులకు అవగాహన

**విశాలాంధ్ర -కడప :** కడపలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని మున్సిపల్ గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో సీఓఎల్ఎస్ (సీపీఆర్) కార్యక్రమం జరిగింది. దాదాపు 150 మంది విద్యార్థులు హాజరయ్యారు సార్. అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వరసుబ్రహ్మణ్యం మరియు డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ కౌశిక్ బోధకులుగా ఉన్నారు. మా ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ మేడమ్ మరియు మా సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవికి అనస్తీషియాలజీ విభాగం నుండికృతజ్ఞతలు తెలియజేశారు.

## గణేష్ మృతికి ఎమ్మెల్యే కిషోర్ సంతపం

**విశాలాంధ్ర-గుర్రంకొండ:** మండలంలోని నడిమి కండ్రిక చెందిన టిడిపి యువ నాయకుడు గణేష్ ఆకస్మితంగా మృతి చెందడంతో సోమవారం పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నడిమి కండికకు చేరుకొని మృతుడు గణేష్ కు నివాళులర్పించాడు వారి కుటుంబాన్ని ఓదార్చారు. తమ వెంట ఉంటానని ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తేవాలని తెలిపారు వీరి వెంట గుర్రంకొండ మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్, మూర్తి రావు ,ఏల్లుట్ల మురళి, మనోహర్ రెడ్డి తదితరులు వున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన తాహసిల్దార్

**విశాలాంధ్ర-పీలేరు:** పీలేరు మండల తహశీల్దారుగా మల్లంపల్లి భీమేశ్వర రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వైస్సార్ జిల్లా ప్రొద్దుటూరు నుండి పీలేరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో సత్వరం స్పందిస్తామని అన్నారు. నూతన తహశీల్దారును రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు సుబ్రహ్మణ్యం, విజయ రెడ్డి, ఆర్ఐ చాణక్య, వీఆర్ఓలు సురేష్ రెడ్డి, ఎర్రయ్య, శిల్ప, కవిత, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టవాండ్లపల్లె తండాలో లీగల్ అవగాహన సదస్సు

**విశాలాంధ్ర- పీలేరు :** బడుగు బలహీన వర్గాలు మరియు ఆదివాసులు నివాసిత ప్రాంతాల్లో న్యాయం,సామాజిక, ఆరోగ్య అంశాలపై మేలైన అవగాహన ఎంతైనా అవసరమని పిహెచ్‌సి తలుపుల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి మరియు పీలేరు పార లీగల్ వాలంటర్ గట్టప్ప తెలియజేశారు. సోమవారం పీలేరు మండల పరిధిలోని పుట్టావాండ్ల పల్లి తండాలో పీలేరు న్యాయ సేవ అధికారిక సంస్థ ఆధ్వర్యంలోన్యాయ సలహాలు మరియు పిహెచ్‌సి తలుపుల వైద్యాధికారి రమేష్ రెడ్డి ఆధ్వర్యములో ఉచిత వైద్య సేవలు మరియు చిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోర్ గ్రూప్ సభ్యులు రాజమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య, కుసుమ, పామున్నీసా, లావణ్య, రత్నం, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు ప్రజలు పాల్గొన్నారు.

## పెద్ద దుద్యాలగ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి

### కెమికల్ ఫ్యాక్టరీని మూసివేయాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

**విశాలాంధ్ర - ముద్దనూరు :** మండల పరిధిలోని పెద్ద దుద్యాల గ్రామంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీని మూసివేసి ఆరోగ్యాన్ని, ఆ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూములను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎం ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం ఆయన కెమికల్ ఫ్యాక్టరీని సందర్శించి, ఫ్యాక్టరీ దగ్గర ఆందోళన చేస్తున్న గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్మెంట్ లోని కాలం చెందిన మందులతో, మున్సిపాలిటీలలోని వేస్టేజ్ మరియు మరికొంత కెమికల్ ఉపయోగించి ఒక మందు గుండు సామాగ్రిని తయారు చేసే క్రమంలో వచ్చే దుర్వాసన వల్ల దుద్యాల గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు శ్వాసకు సంబంధించిన వ్యాధులతో, చర్మ వ్యాధులతో, ఇబ్బందులు పడతాఉన్నారు. అలాగే నీరు కూడా కలుషితమయ్యే అవకాశం ఉంది. దీని ద్వారా వ్యవసాయ భూములు దెబ్బతిని బీడు భూములుగా మారే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం పెద్ద దుద్యాల గ్రామ ప్రజలకు న్యాయం చేసే విధంగా కెమికల్ ఫ్యాక్టరీని మూసి వేయించి ప్రజల ఆరోగ్యాలను వ్యవసాయ భూములను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, చాపాడు మహబూబ్ బాషా, జగన్, సాంబశివారెడ్డి, హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## చంద్రయ్య మృతికి ఎమ్మెల్యే సంతాపం

**విశాలాంధ్ర - పీలేరు :** పీలేరు మండలం జాండ్ల పంచాయతీ అవులయ్య గారిపల్లెకు చెందిన ఆవుల చంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటు అంటూ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన చంద్రయ్య వార్త విన్న ఆయన టీడీపీ శ్రేణులతో కలిసి ఆయన మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. చంద్రయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్లే తోపాటు టీడీపీ శ్రేణులు,కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వీల్ చైయిర్స్ వితరణ

**విశాలాంధ్ర- పీలేరు :** పీలేరు పట్టణంలోని నూత ˊనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రికి రోగుల కోసం, కె. రామయ్య, యం. హరినాథ నాయుడు, శ్రీనివాసులు దాతలు రెండు వీల్ చైర్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ పీలేరు పట్టణ అధ్యక్షులు దళ వాయి సురేష్ కుమార్ రెడ్డి,అలియాస్ (కంచి సూరి) ఆధ్వర్యంలో జరిగింది. సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ సర స్వతిలు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆసుపత్రిలో ఉన్న సమస్యను గుర్తించి పేషంట్ లను అత్యవసర విభాగానికి తరలించే వీల్‌చేర్లు అందివ్వడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షామియాన జయన్న,రెడ్డి ముని, కటారి మురళీ మోహన్, కటారి సురేష్, మోహన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లె తహసీల్దార్‌గా ఖాజాబీ బాధ్యతలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె తహసిల్దారుగా సోమవారం ఖాజాబీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న రమాదేవి తిరిగి అనంతపురం జిల్లాకే బదిలీ కావడం పాఠకులకు తెలిసిందే. మదనపల్లె తహసిల్దారుగా ఖాజాబీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఖాజాబీ మదనపల్లె తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ భాషను మర్యాద పూర్వకంగా కలిసి స్వీట్ బాక్స్ అందజేశారు.

## రామసముద్రం మండల తహసిల్దార్‌గా నిర్మలాదేవి

విశాలాంధ్ర-రామసముద్రం: రామసముద్రం నూతన తహసిల్దార్‌గా నిర్మలాదేవి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆమెకు సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు .ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ నిర్మలాదేవి మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సంస్థలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజ మండల సర్వేయర్ నాగరాజ కార్యాలయ సిబ్బంది రెడ్డప్ప వీఆర్వోలు శేఖర్ జగదీష్ రెహమాన్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## భర్త కోసం భార్యలు ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె చంద్ర కాలనీలో భర్త కోసం ఇద్దరు భార్యలు విషం తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడి ఆస్పత్రిలో చేరారు. సోమవారం జరిగిన ఘటనపై పోలీసుల కథనం మేరకు స్థానిక టమాటా మార్కెట్లో పనిచేసే రెడ్డిశేఖర్‌కు మొదటి భార్య దుర్గమ్మ ఉండగా లక్ష్మీ అనే మహిళను మరో వివాహం చేసుకున్నాడు. ఈ విషయమై ఇద్దరి భార్యలకు తెలిసి పోయి ఇద్దరూ గొడవపడి విషం తాగారు. స్థానికులు బాధితులను జిల్లా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

## అన్నా క్యాంటీన్‌లను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ పరిధిలోని అన్న క్యాంటీన్ ల పనులను కడప నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ మరియు అడిషనల్ కమిషనర్ కే రాకేష్ చంద్రం పరిశీలించారు. సోమవారం మార్నింగ్ విజిట్లో భాగంగా బళ్లారి రోడ్, మాచుపల్లి బస్టాండ్, ఓల్డ్ బస్టాండ్, జడ్పీ ఆఫీస్ మరియు మున్సిపల్ ఆఫీస్ వద్ద జరుగుతున్నటువంటి అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను సంబంధిత ఇంజనీర్ విభాగ అధికారులు మరియు శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. బళ్లారి రోడ్డు నందు పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ వారి యొక్క హాజరు పట్టికలను పరిశీలించారు అనంతరం ఉదయాన్నే మెయిన్ రోడ్స్ అంతాకూడా శుభ్రం చేసుకుని అనంతరం వీధిలో నందు చెత్తను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. అక్కడ ఉన్నటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చిన్నారులు గోడలపై వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఓల్డ్ బస్టాండ్ వద్ద నిర్మిస్తున్నటువంటి అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలిస్తూ నాణ్యత లోపాలు లేకుండా పనులను పూర్తి చేయాలని వాటికి కేటాయించిన సమయానికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాల్సినదిగా ఇంజనీర్ విభాగ అధికారులకు ఎస్సీ రత్నాల రాజును ఆదేశించారు. ప్రభుత్వం ఆదేశించిన సమయానికి అన్నా క్యాంటీన్లు అన్నీ కూడా నాణ్యత లోపాలు లేకుండా పనులను పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బస్సు బైక్ ఢీకొని వ్యక్తి మృతి



విశాలాంధ్ర-గాలివీడు: ఎదురెదురుగా వస్తున్న బస్సు బైక్ ఢీకొన్న ప్రమాదంలో ముండ్ల ఆదినారాయణ రెడ్డి(50) మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు మృతుడు తంబల్లపల్లి మండలం దేవరింటిపల్లె నివాసిగా కాగా గాలివీడు మండలం ఉయ్యాలవాండ్ల పల్లెలో తన కుమార్తెను ఇచ్చి వివాహం చేశాడు. సోమవారం కుమార్తెను, మనుమరాలిని చూసి తిరుగు ప్రయాణంలో గాలివీడులో తన వ్యక్తిగత పనులు చూసుకుని వెళుతుండగా మార్గమధ్యంలో కుమ్మరపల్లె కొయ్య మిషన్ వద్ద మదనపల్లె నుండి వస్తున్న హైయ్యర్ బస్ డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తతో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొనడంతో ద్విచక్రవాహన చోదకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని లక్కిరెడ్డిపల్లెకు తరలించారు.

### పార్లమెంటులో వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లుకు
## టీడీపీ, జనసేన, వైసిపి పార్టీలు వ్యతిరేకించాలి: ఇన్సాఫ్

విశాలాంధ్ర-కడప రూరల్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింల భూ యాజమాన్య హక్కులను హరించేందుకు, ద్వితీయ శ్రేణి పౌరులు మార్చే కుట్రలో భాగంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను సైతం కాజేయడానికే ఏకంగా 40 సవరణలు సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెడుతున్నారని దీనిని వ్యతిరేకించాలని తెలుగుదేశం, జనసేన, వైఎస్ఆర్పీపి పార్లమెంటు నాయకులకు ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు కే.సి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. దేశంలో సాయిధబలగాలు, రైల్వే ఆస్తులు తర్వాత సుమారు 9 లక్షల ఎకరాలు లక్షల కోట్ల విలువ చేసే మూడో అతిపెద్ద భూ యజమాని వక్ఫ్ బోర్డు అని గుర్తు చేశారు. రాజులు మతపరమైనటువంటి కార్యక్రమాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయుట కొరకు ఇనాములుగా భూములు ఇచ్చారని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ముస్లింల ఆస్తులను కాపాడటం కోసం 1954 వక్ఫ్ చట్టం తీసుకొచ్చారని, అప్పట్లో సర్వే చేసి గెజిట్ లో నమోదు చేసి ఎవరి పేరు మీద ఆస్తులు ఉన్నాయో వారికి టైటిల్ ఇవ్వటం జరిగిందన్నారు. ప్రస్తుతం వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంత మవుతున్నాయని కాపాడటానికి మరిన్ని ఎండోమెంట్ తరహాలో అధికారాలు ఇవ్వాల్సింది పోయి వక్ఫ్ బోర్డు కు ఉన్న అధికారాలను కుదించే విధంగా బిల్లు ప్రవేశ పెట్టడం వక్ఫ్ ఆస్తులను కాజేయాలనే దురుద్దేశంతోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకువస్తున్నారని ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిల్లుకు మద్దతును నిరాకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఇన్సాఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గౌస్, నాయకులు యన్.దస్తగిరిలు పాల్గొన్నారు.

## రైతులకు ఈ పంట నమోదు చేయాలి:ఏవో

విశాలాంధ్ర-రామాపురం: పంట సాగు చేసిన రైతులు పంట ఈ పంట యాప్‌లో నమోదు చేయాలని ఆయా రైతు సేవా కేంద్రాల ఇన్చార్జులు గ్రామాల వీఆర్వోలకు సూచించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఖరీఫ్ సాగు సంబంధించి 2024-25 పంట నమోదు కార్యక్రమంపై సోమవారం రైతు సేవా కేంద్రం ఇన్చార్జిలకు వీఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం ఇన్చార్జిలు విఆర్వోలు సహకారంతో ఫీల్డ్ లెవల్లో పంట వేసిన ప్రతి ఒక్క రైతు పంట వివరాలను ఈ పంట యాప్ లో నమోదు చేయాలని ఆమె అన్నారు. మండలంలో 12 రెవెన్యూ గ్రామాలకు గాను 9 గ్రామాలలో రీ సర్వే పూర్తి అయిందని రీ సర్వే అయిన గ్రామాలలో మొదటిగా వీఆర్వో జాయింట్ ఎల్. ఆర్. మేంబర్స్ ను నమోదును ప్రతి రైతు యొక్క విస్తీర్ణము ఖాతా వారిగా వారి యొక్క లాగిన్ లో అప్డేట్ చేయవలసిందిగా ఆమె తెలిపారు. ఈ ఫోటో యాప్ గురించి ఈ ఫోటో యాప్ గురించి రైతు సేవ కేంద్రం ఇన్చార్జి లకు వీఆర్వోలకు పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఏ సిద్దేశ్వర రావు. ఆర్ ఐ రవికుమార్. ఏఈఓ కవిత. కే నాగార్జున. ఏ.ఎస్.ఓ. రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వైవీయూ పీజీ నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల
### పరీక్షల విభాగాన్ని అభినందించిన వైవీయూ వీసీ

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగి వేమన విశ్వ విద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ నాలుగో సెమిస్టర్ ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.రఘునాథ్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి లు విడుదల చేశారు. పీజీ కోర్సులైన సైకాలజీ, మైక్రోబయాలజీ, మ్యాథమ్యాటిక్స్, జియాలజీ, ఫుడ్ టెక్నాలజీ, జువాలజీ, మైక్రోబయాలజీ, ఎన్విరాన్మెంటల్ సైన్సు, బోటనీ, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ, ఫిజిక్స్,ఎంపీఈడీ సబ్జెక్టులలో ఉత్తమ ఫలితాలు లభించాయన్నారు. ఈ సందర్భంగా త్వరితగతిన ఫలితాలు విడుదల చేసిన పరీక్షల విభాగాన్ని వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సహాయ పరీక్షల నియంత్రణ అధికారులు డా.మమత డా.శ్రీనివాసరావు, డాక్టర్ వెంకట్రామ్ పాల్గొన్నారు.

### విద్యార్థి మహమ్మద్ యాసీన్‌కి
## న్యాయం జరగాలి:ఏఐఎస్ఎఫ్
### పాఠశాల కరస్పాండెంట్‌పై చర్యలు తీసుకోవాలి
### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ఎదురుగా ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మొలకలచెరువు మండలంలోని ఎస్ పివిబి పాఠశాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కోశాధికారి వినయ్ మాట్లాడుతూ ఈ నెల రెండో తారీఖున ఎస్పి విబి పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న మహమ్మద్ యాసిన్ విద్యార్థి పై పాఠశాల కరస్పాండెంట్ అక్కమ్మ శ్రీనివాస్ రెడ్డి విచక్షణారహితంగా దాడి చేసి విద్యార్థిని గాయపరిచి చిత్రహింసకు గురి చేసినటువంటి ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు సంఘటన జరిగిన తరువాత స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసు వారు పట్టీనట్లు వ్యవహరించినందుకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అదేవిధంగా పాఠశాలలో విచారణ పేరుతో డివైఈవో , ఎంఈఓ విద్యార్థి తల్లిదండ్రులు ను పిలవకుండా పాఠశాల కరస్పాండెంట్, అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల ను విచారించడం సరైనది కాదని విద్యార్థి తల్లిదండ్రులని పిలిపించి విచారణ జరిపి ఉంటే బాగుండేదని ఏఐఎస్ఎఫ్ అభిప్రాయపడుతున్నామని అన్నారు. ఈ పాఠశాలపై డివైఈవో సమగ్రమైన విచారణ జరిపి మహమ్మద్ యాసిన్ పై దాడి చేసిన కరస్పాండెంట్ పై క్రిమినల్ కేసులు బనాయించి, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డివైఈవో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అలా పాఠశాలపై చర్యలు తీసుకొని ఎడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ధర్నాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులకు హెచ్చరించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్, గణేష్, లిఖిత్,హేమంత్, నాగరాజు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధూళితో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు: జమ్మలమడుగు మండలంలోని గొరిగెనూరు గ్రామ ప్రజలు దుమ్ము ధూళి వలన తీవ్ర ఇబ్బందులను తాము ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జమ్మలమడుగు పెన్నా నది సరిహద్దు గ్రామం కావడంతో జమ్ము దట్టంగా పెరిగింది. ఇటీవల పెన్నానదిలో ఉన్న జమ్ము ఎండిపోవడంతో గాలికి తమ ఇళ్లల్లోకి దుమ్ముదులి వచ్చి చేరుతుందని ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా గొనుగనూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ మరియు ఓసి కాలనీ లో నివసించే వారి గృహాలలో దుమ్ము వచ్చి చేరుతుందని అన్నారు. దుమ్ము ఇళ్లల్లోకి రావడంతో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారి అవస్థలు పడుతున్నామన్నారు. అలాగే దుమ్ము కళ్లల్లో పడుతుండడంతో కంటి సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. దీంతో నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు తమ సమస్యకు స్పందించి వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## టైక్వాండోలో జాతీయస్థాయికి ఎంపిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈనెల 2, 3, 4వ తేదీన బాలాజీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుండి 425 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోరుమామిళ్ల నుండి 25 మంది క్రీడాకారులు పాల్గొని ఐదు బంగారు పథకాలు ఆరు కాంస్య పథకాలు సాధించినారు. బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రనందు సెప్టెంబర్ 9 10 మరియు 11వ తేదీన జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు అని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ టోర్నమెంట్ నందు కోచ్‌లు గా సుభాష్, ఉస్మాన్లు పాల్గొన్నారు. సబ్ జూనియర్స్ విభాగంలో నదీష్ 21కేజీల బంగారు పతకం,వెంకట కళ్యాణ్ 23 కేజీ బంగారు పతకం,తస్విక వనమై 24 కేజీల కాంస్యపతకం, సుధీన్ కృష్ణ 18కేజీ కాంస్యపతకం, ఫయుం భాష 38కేజీల కాంస్య పతకం, క్యాడియట్ విభాగంలో అబ్దుల్ అజీజ్ 33కేజీల బంగారు పతకం, లోక్షిత 55కేజీల బంగారు పథకం, చరణ్ 65కేజీల బంగారు పథకం, సాహిత్య 33కేజీల కాంస్య పతకం, నందు 41కేజీల కాంస్య పతకం, లక్కీ 44 కేజీ కాంస్య పతకాలు సాధించినారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.

## తహసీల్దార్‌గా రామచంద్రుడు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండల తహసీల్దార్‌గా బి రామచంద్రుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా మహానంది నుండి ఆయన బదిలీపై తొం దూరు కి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన యస్ జిలాని సత్యసాయి జిల్లా కి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటు లో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్ప గుచ్ఛాన్ని అందించి శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పి రామకృష్ణారెడ్డి వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఈశ్వరయ్య

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల నూతన తహసిల్దార్ గా తుమ్మాది ఈశ్వరయ్య సోమవారం బాధ్యతల ను స్వీకరించారు. ఈయన ఎన్నికల అనంతరం బదిలీపై అనంతపురం జిల్లా నుంచి వైఎస్సార్ కడప జిల్లాకు వచ్చారు. 2012 నుంచి వివిధ మండలాల తహశీల్దార్‌గా విధులు నిర్వహించారు. పులివెందుల రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో తొలి డివిజినల్ పరిపాలనాధికారిగా కూడా విధులు నిర్వహించారు. రెవెన్యూపరమైన విషయాలల్లో నిక్కచ్చిగా వ్యవహరిస్తానని, అందరికీ న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఈశ్వరయ్య ఈ సందర్భంగా వెల్లడించారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే పౌష్టిక ఆహారం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మం డలం కేశ లింగ య్య పల్లె అంగన్వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్ కు జీవామృతం తయారు చేయించడం జరిగింది. పకృతి వ్యవ సాయంలో పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందుతుంది. కిచెన్ గార్డెన్ వల్ల. పకృతి వ్యవసాయ సిబ్బంది.బాలు. రమ ణ .ఇతర రైతులు ఈ కార్యక్రమంలో హాజరడం జరిగింది. పకృతి వ్యవసాయ సిబ్బంది బి. తిరుమలయ్య తెలపడం జరిగింది.

# కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని జిల్లాల కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ప్రతిష్టను ఇనుమడించేలా అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరా రు. అమరా వతిలోని సచివాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. సదస్సుకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడి యా, సిసిఎల్ఏ జి.జయలక్ష్మి, పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శు లు, కార్యదర్శులు, శాఖాధి పతులు, జిల్లా కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొ న్నారు. రాష్ట్రం పునర్ నిర్మాణానికి కలెక్టర్లు పనిచేయాలని ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యే దిశగా చూడాలని సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా కలెక్టర్లు పనిచేయాలని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# రాజకీయ వేధింపులపై కలక్టరేట్ ఎదుట స్కీమ్ వర్కర్ల ధర్నా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కూటమి నేతల రాజకీ య వేధింపులపై స్కీం వర్కర్లు రాయచోటి లో కదంతొక్కారు. ఉద్యోగ భద్రతకై నినదించారు. రాజకీయ కారణాల తో తొలగించిన వారిని బేషరతుగా విధులలోకి చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ కలక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రం డిఆర్‌ఓకి అందించారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు ఉపాధ్యక్షులు శ్రీనివాసులు , సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు కోశాధికారి హరిశర్మ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, ఏపీ వెలుగు వివోఏ ఉద్యో గుల సంఘం అధ్యక్ష జిల్లా ప్రధాన కార్యదర్శులు రాణి, రెడ్డెప్ప లు మాట్లాడుతూ, చిన్నమండెం రామాపురం గాలి వీడు సంబేపల్లి కలకడ కెవి పల్లి తంబళ్లపల్లి మండలాల్లో చిరుద్యోగులైన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, వెలుగు యనిమేటర్లను రాజీనామాలు చేయాలని తీవ్రమైన రాజ కీయ వత్తిడి తెస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కూటమినేతలు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి నేడు అధికారంలోకి రాగానే ఉద్యోగులను తొలగిస్తూ జగన్ అడుగుజాడల్లోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులను మార్చడానికి రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, అంగన్వాడీ కార్యకర్త వేధింపులు తాళలేక ఆత్మహత్య ప్రయత్నం చేస్తే కనీస పరామర్శించటం లేదు మహిళలు అంటే బాధ్యత లేదన్నారు ఎమ్మెల్యే పదవి ముగియగానే 50వేలు పెన్షన్ ఇచ్చినట్లుగా, ఉద్యోగులకు కూడా 25వేలు పెన్షన్ ఇస్తే రాజీనామాలు చేయడానికి మేము సిద్ధమేనని తెలిపారు. రాజకీయ వేధింపులపై స్థానిక ఎమ్మెల్యేలను కలుస్తుంటే పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు కార్యకర్తల ద్వారానే మేము గెలిచామని చెప్పుకోవడం ప్రజా తీర్పును అవహేళన చేయడమేనన్నారు. స్థానిక కూటమి నాయకులను కట్టడి చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఉన్నత విద్యాసంస్థల వైస్ ఛాన్స్ లర్లు, ఐఏఎస్, ఐపీఎస్, పోలీసు ఉన్నత అధికారులకు సైతం ఈ రాజకీయ వేధింపులు తప్పడంలేదని, ఇలాగే కూటమి నేతల వైఖరి కొనసాగితే ప్రజల్లో వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. 20 లక్షల ఉద్యోగాలసిస్తామని ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారని తెలిపారు. తక్షణం రాజకీయ కారణాలతో తొలగించిన ఉద్యోగులను విధులలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి , అంగన్వాడీ సంఘం నాయకులుసిద్ధమ్మ రమణమ్మ మధురవాణి విజయ ఈశ్వరమ్మ సుకుమారి లక్ష్మీదేవి రమణమ్మ, జ్యోతి, ఆశా సంఘం నాయకులు పామిద వివోఏ సంఘం జిల్లా కోశాధికారి సుబ్రమణ్యం ,రెడ్డెప్ప రెడ్డి,కృష్ణమ్మ పరంజ్యోతి రెడ్డెప్ప మధ్యాహ్న భోజన సంఘం నాయకులు రమేష్ శ్రీరాములు పంచాయితీ వర్కర్స్ లీడర్ శేఖర్ నాయక్ హమాలీ సంఘం మాధవయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగినేని నరసింహులు మృతి పార్టీకి తీరని లోటు

### గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ

విశాలాంధ్ర-రాజంపేట : రాజంపేట మండల కేంద్రంలోని మిట్టమీద పల్లెకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు నాగినేని నాగేశ్వర్ సోదరుడు నరసింహులు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ అన్నారు. నాగినేని నరసింహులు ఆకస్మిక మృతి చెందగా సోమవారం టీడీపీ నాయకులు మిట్టమీద పల్లెలోని మృతుడి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్వీ రమణ మాట్లాడుతూ నాగినేని నరసింహులు అకాల మరణం తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి లీగల్ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ, టిడిపి మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, కావుటూరి సుబ్రహ్మణ్యం నాయుడు, పతకమూరి నరేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన కూటమి నేతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండల తాహసీల్దార్ శోభన్‌బాబు, అర్బన్ సీఐ నరేష్‌బాబును సోమవారం ఎన్డీఏ కూటమి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.అధికారులు తాజాగా ఇక్కడ పదవీబాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో వారిని కూటమి నాయకులు శిరిగిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, వీరి వెంకటేష్, వీరి విజయేంద్ర కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత సంస్థకు భారీ విరాళం

### రూ.2 లక్షలు ప్రకటించిన ఎన్ఆర్ఐ

విశాలాంధ్ర-గాలివీడు: మానవతా సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఎన్ఆర్ఐ గీదర నాగభూషన్ రెడ్డి రూ.2,01,116 భారీవిరాళాన్ని ప్రకటించారు.గాలివీడు మండలం ప్యారంపల్లి గ్రామానికి చెందిన గీదర ఈశ్వంరెడ్డి కుమారుడు గీదర నాగభూషణరెడ్డి మానవత సేవలకు ఆకర్షితుడై తనవంతు సహాయంగా ఈ మొత్తాన్ని విరాళంగా ప్రకటించినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవత రాష్ట్రా వ్యాప్తంగా అనేకసేవలు ఆదర్శవంతంగా చేస్తున్న సేవలకు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గీదర ఈశ్వరరెడ్డి,గీదర ధర్మారెడ్డి, మానవత చైర్మెన్ సుబ్బారెడ్డి,కన్వీనర్ శివారెడ్డి,అధ్యక్షుడు మనోహరరెడ్డి, చెంగల్ రాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా: కడప సిటి, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట, గోపవరం

అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444